క్లుప్తంగా

మళ్లీ బీఆర్ఎస్‌దే అధికారం



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

కట్టంగూర్ : మూడోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన పలు పార్టీల నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యే సమక్షంలో రామచంద్రాపురంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సూరారపు ప్రియాంకగణేష్, ఎంపీటీసీ వానుమయ్య ఉన్నారు.

ట్రస్మా మండల కమిటీ ఎన్నిక

చిట్యాల : చిట్యాల మండలంలోని గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్య సంఘం (ట్రస్మా) మండల కమిటీని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ముక్కాముల రాంమోహన్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎండీ జమీరొద్దీన్, ప్రధాన కార్యదర్శిగా వై శంకర్, కోశాధికారి శ్రీధర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఎస్ఎఫ్ సుందర్, శ్యాంసుందర్ రెడ్డి, జి అలెగ్జాండర్, జాన్‌రెడ్డి, మండల కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

రైతు రుణమాఫీలో ప్రభుత్వం విఫలం

మునుగోడు : బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైయిందని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బండా శ్రీశైలం ఆరోపించారు. సోమవారం మునుగోడులోని ఆ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో సీపీఎం మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు, మండల కమిటీ సభ్యుడు యసరాని శ్రీను, లింగస్వామి, మల్లేష్ పాల్గొన్నారు.

పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

నల్లగొండ టౌన్ : నల్లగొండ మెడికల్ కళాశాలలో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీగార్డ్ కార్మికుల పెండింగ్ వేతనాలు ఇప్పించాలని కోరుతూ సోమవారం మెడికల్ కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ కర్ణన్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. కొత్త టెండర్లను వెంటనే పూర్తి చేయాలని కోరారు. నాలుగు నెలలుగా కార్మికులకు వేతనాలను ఇవ్వని కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎండీ జకీర్, అండాలు, చంద్రమ్మ, కోటేశ్వరి, సీత, లక్ష్మి, శిల్ప, జమీర్, శ్రీను, కృష్ణవేణి, కరుణ, అన్నపూర్ణ పాల్గొన్నారు.

కుల రహిత సమాజం కోసం ఉద్యమించాలి

నకిరేకల్ : కుల వ్యవస్థ నిర్మూలనకు ప్రజలు ఉద్యమించాలని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఇందూరు సాగర్ పిలుపునిచ్చారు. నకిరేకల్‌లో యానాల మల్లారెడ్డిస్మారక భవనంలో సోమవారం నిర్వహించిన కుల నిర్మూలన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సదస్సులో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు చిరంజీవి, నాయకులు సోమయ్య, వెంకటేశ్వర్లు, శంకర్, చెరుకు సైదులు, బందారు వెంకన్న, పాల్గొన్నారు.

శాఖ గ్రంథాలయ చైర్మన్‌గా కంబాలపల్లి కృష్ణ

శాలిగౌరారం : శాలిగౌరారం మండల శాఖా గ్రంథాలయ చైర్మన్‌గా మండలంలోని గురుజాల గ్రామానికి చెందిన కంబాలపల్లి కృష్ణ సోమవారం నియమితులయ్యారు. ఈ మేరకు తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి తాను నిరంతరం పాటుపడతానన్నారు. తనను గ్రంథాలయ చైర్మన్‌గా నియమించిన ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

పురుషోత్తమాచార్యులకు సన్మానం



శాలువాతో సన్మానిస్తున్న సుమలత

నకిరేకల్ : జాతీయ ఉత్తమ ఫిల్మ్ క్రిటిక్ అవార్డు గ్రహీత ముడుంబై పురుషోత్తమాచార్యులను నల్గొండలో అన్నమయ్య కళాసమితి అధ్యక్షురాలు సుమలత ఆధ్వర్యంలో సోమవారం మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుమలత మాట్లాడుతూ 2021 సంవత్సరంలో పురుషోత్తమాచార్యులు సినీ పాటల విమర్శకుడిగా రాసిన వ్యాసాలకు ఈ అవార్డు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ కళాసమితి ప్రతినిధులు పృథ్వీ, లావణ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యం

- ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

శాలిగౌరారం : అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగిస్తుందని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్‌హాల్‌లో సోమవారం గృహలక్ష్మి పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను ఆయన పంపిణీ చేశారు. అంతకముందు సుమారు కిలో మీటరు పొడవునా భారీ ర్యాలీ చేపట్టగా ఎమ్మెల్యేను భుజాలపై మోస్తూ ముందుకు సాగారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంట లక్ష్మమ్మ, జెడ్పీటీసీ ఎర్ర రణీల, వైస్ ఎంపీపీ అనిత, వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, వైస్‌చైర్మన్ గుజిలాల్ శేఖర్ బాబు, సింగిల్‌విండో చైర్మన్ తాళ్లూరి మురళి, వైస్‌చైర్మన్ మహేందర్‌రెడ్డి, రైతుబంధు మండల కోఆర్డినేటర్ శ్రీనువాసులు, జిల్లాసమితి సభ్యులు జేరిపోతుల చంద్రమౌళి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న, నాయకులు కిరణ్, వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, శంకర్, హతీష్‌రెడ్డి, సత్తయ్య, కృష్ణ, ధనుజంయ తదితరులు పాల్గొన్నారు.



గృహలక్ష్మి పథకం లబ్ధిదారురాలుకు మంజూరు పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

గురుజాల–మానాయికుంట బ్రిడ్జి ప్రారంభం

శాలిగౌరారం : తెలంగాణ ప్రభుత్వం రూ. 22.80 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన హైలెవల్ బ్రిడ్జితో పాటు అప్రోచ్ డబుల్‌లైన్ రోడ్లను తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రజల దశాబ్దాల కలను నెరవేర్చడంతో పాటూ ప్రమాదకరమైన ఏళ్లనాటి ఏటి ప్రయాణ కష్టాలను తొలగించినందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి పనిచేయడమే తన ధ్యేయమని, తుంగతుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో సంపూర్ణంగా అభివృద్ధి సాధించి తీరుతానన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ ఎస్ఈ నర్సింహ, ఈఈ శంకరయ్య, డీఈఈ షెహనాద్, శాలిగౌరారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మామిడి తేజస్వీ, అడ్డగూడూరు ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్లు, శాలిగౌరారం, అడ్డగూడూరు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐతగోని వెంకన్న, కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, శాలిగౌరారం మండల నాయకులు నూక కిరణ్, కట్ట వెంకట్‌రెడ్డి, మామిడి సర్వయ్య, కృష్ణ పాల్గొన్నారు.



బ్రిడ్జిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

బీపీ మండల్ విగ్రహాన్ని సొంత ఖర్చులతో ఏర్పాటు చేస్తా

నల్లగొండ టూటౌన్ : బీసీ ఉద్యోగ సంఘాలు, బీసీ సంఘాల కోరిక మేరకు ఓబీసీ రిజర్వేషన్ల పితామహుడు, మండల్ కమిషన్ చైర్మన్ బీపీ మండల్ విగ్రహాన్ని తన సొంత ఖర్చులతో పంచతత్వ పార్కులో ఏర్పాటు చేయనున్నట్లు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని పంచతత్వ పార్కు ఎదుట బీపీ మండల్ విగ్రహం ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. విగ్రహ నిర్మాణం త్వరగా పూర్తి చేసి అవసరమైతే అక్టోబర్ 2న మంత్రి కేటీఆర్‌తో ప్రారంభోత్సవం చేయిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ, హాలియా మార్కెట్ కమిటీ చైర్మన్లు చీర పంకజ్‌యాదవ్, జవ్వాజి వెంకటేశం, మున్సిపల్ వైస్ చైర్మన్ రమేష్‌గౌడ్, సూర్యనారాయణ, వేణు, సమీర్‌కుమార్, పరమేష్‌యాదవ్, నారాయణయాదవ్, శంకర్‌గౌడ్, లక్ష్మీనారాయణ, పరమేష్, కాశయ్యగౌడ్, ప్రభాకర్ పాల్గొన్నారు.



మండల్ చిత్ర పటం వద్ద నివాళులర్పిస్తున్న కంచర్ల భూపాల్‌రెడ్డి

నీలగిరి అభివృద్ధికి రూ.87 కోట్లు విడుదల

నల్లగొండ టూటౌన్ : నీలగిరి పట్టణాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.87 కోట్లు విడుదల చేసినట్లు నల్లగొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వార్డుల్లో అభివృద్ధికి రూ.55 కోట్లు, రోడ్ల విస్తరణకు రూ.32 కోట్లు చొప్పున మొత్తం రూ.87 కోట్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. పట్టణంలోని 48 వార్డుల్లో సీసీ రోడ్లు, సీసీ డ్రెయినేజీల నిర్మాణం, పార్కుల అభివృద్ధి, తాగు నీటి పనుల కోసం రూ.55 కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. డీఈఓ కార్యాలయం నుంచి కేశరాజుపల్లి వరకు మీడియన్, సెంట్రల్ లైటింగ్, చెట్ల పెంపకం కోసం రూ.18 కోట్లు, హైదరాబాద్ రోడ్డులోని వివేకానంద విగ్రహం నుంచి పెద్దబండ వరకు మీడియన్, సెంట్రల్ లైటింగ్, ఫుట్‌పాత్‌ల నిర్మాణం, డ్రెయినేజీ నిర్మాణం కోసం రూ.14 కోట్లు కేటాయించనున్నట్లు వెల్లడించారు. నల్లగొండ అభివృద్ధికి అడిగినన్ని నిధులు కేటాయించి, పట్టణం సుందరవనంగా అభివృద్ధి పర్చేందుకు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. నీలగిరి పట్టణాన్ని దత్తత తీసుకొని వందల కోట్ల రూపాయలు ఇచ్చి, అభివృద్ధిలో తనను భాగస్వామ్యం చేసిన సీఎం కేసీఆర్‌కు తాను జీవితాంతం రుణపడి ఉంటానని తెలిపారు.

దళిత కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందించాలి

నల్లగొండ రూరల్ : దళిత కుటుంబాలకు వంద యూనిట్ల ఉచిత విద్యుత్ అందించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నల్లగొండ మండల విద్యుత్ ఏఈ కార్యాలయం వద్ద కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీఓ 342 జారీ చేసి నేటికి వంద యూనిట్ల ఉచిత విద్యుత్ అమలు చేయడం లేదన్నారు. అనంతరం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పోరాట సమితి జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నర్సింహ, రవీంద్రకుమార్‌లు, నాయకులు అంజయ్య, సైదులు, అరుణ కుమారి, రాములు, ఎల్లయ్య, నరహరి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : జీఓ నంబర్ 342 ప్రకారం దళిత కుటుంబాలకు 101 యూనిట్ల ఉచిత్ విద్యుత్ అందించాలని కుల వివక్ష పోరాట సమితి(కేవీపీఎస్) జిల్లా సహాయ కార్యదర్శి బొట్టు శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కేవీపీఎస్ ఆధ్వర్యంలో గట్టుప్పల్ మండల కమిటీ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం సంబంధిత అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక శంకరయ్య, వడ్డేపల్లి శంకర్ , నక్క ముత్తమ్మ, బీమనపల్లి లక్ష్మమ్మ, ఎర్ర యాదయ్య, మాల శంకరయ్య, వడ్డేపల్లి కృష్ణ, ఖమ్మం స్వామి, యాదమ్మ ,లక్ష్మమ్మ, సైదమ్మ, కిన్నెర పుష్పమ్మ, గుజ్జ వెంకటేశం, పాల్గొన్నారు.



నల్లగొండ రూరల్ : వినతిపత్రం అందిస్తున్న కేవీపీఎస్ నాయకులు

నకిరేకల్ : దళిత గృహలకు 101యూనిట్ల ఉచిత్ విద్యుత్‌ను అందించాలని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ డిమాండ్ చేశారు. దళిత గృహలకు 101 యూనిట్ల ఉచిత్ విద్యుత్ ఇవ్వాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో నకిరేకల్ ఏడీఏ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారి శ్రీకాంత్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, నాయకులు మర్రి వెంకటయ్య, వంటెపాక వెంకటేశ్వర్లు, పాలడుగు పరమేష్, మాచర్ల శంకర్ పాల్గొన్నారు.

అర్హులైన రైతులకు రుణమాఫీ చేయాలి

నల్లగొండ టౌన్ : అర్హులైన రైతులందరికీ రుణమాఫీని అమలు చేయాలని బీసీ యువజనసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగం లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం పలు గ్రామాలకు చెందిన రైతులతో కలిసి స్థానిక కెనరా బ్యాంకు ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు పరిధిలో వేలాది మంది రైతులకు రుణమాఫీ రావాల్సి ఉండగా బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం కారణంగా పదుల సంఖ్యలో రైతులకు రుణమాఫీ అయ్యిందన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి అర్హులైన రైతులందరికి రుణమాఫీ అందేలా చూడాలని కోరారు. సమాచారం అందుకున్న కలెక్టర్ కర్ణన్ అర్హులందరికీ రుణమాఫీ వచ్చేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు రొయ్య అంజయ్య, రుద్రాక్షి రవి, ముత్తయ్య, యాదయ్య, లింగయ్య, నగేష్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతి

మునుగోడు : ప్రభుత్వం ప్రకటించిన రైతు రుణమాఫీ అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని మునుగోడు మండలానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, రైతులు జిల్లా కలెక్టర్ ఆర్.వి కర్ణన్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. మునుగోడు మండల వ్యాప్తంగా ఉన్న మూడు కెనరా బ్యాంక్‌లో 2018లో పంట రుణాలు తీసుకున్న దాదపు 4700 మంది రైతులకు నేటికీ రుణమాఫీ కాలేదని, వారందరికీ రుణమాఫీ చేయాలన్నారు.



నల్లగొండ టౌన్ : కెనరా బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న రైతులు

కొంపల్లి బ్యాంక్ ఎదుట ఆందోళన

మండలంలోని కొంపల్లి గ్రామంలోని కెనరా బ్యాంక్ ఎదుట ఆ చుట్టూ పక్కల గ్రామాల రైతులు ఆందోళన చేపట్టారు. ఉదయాన్నే బ్యాంక వద్దకు చేరుకుని తమకు ఎందుకు రుణమాఫీ వర్తించడం లేదని బ్యాంక్ సిబ్బందిని ప్రశ్నించారు. తమకు సరైనా సమధానం చెప్పేవరకు బ్యాంక్‌లో ఎలాంటి పనులు కొనసాగించవద్దని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని రైతులని సముదాయించి ఆందోళనని విరమింపజేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి, వెల్మకన్నె గ్రామాల సర్పంచ్‌లు జాల వెంకన్న యాదవ్, చెల్లమల్ల వెంకట్‌రెడ్డి, వెల్మకన్నె ఎంపీటీసీ చాపల మారయ్య, అప్పారావు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు, వేతనాలు చెల్లించాలి

నల్లగొండ టౌన్ : మధ్యాహ్న భోజన పథక కార్మికులకు పెంచిన వేతనాలతో పాటు పెండింగ్ బిల్లులను చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు నూనె రామస్వామి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో వారు మాట్లాడారు. ఆరు నెలలుగా బిల్లులు పెండింగ్‌లో ఉండడం వలన అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు నెలకు రూ.26 వేల వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జంగమ్మ, రాజేశ్వరి, జి.వెంకటరాములు, మల్లయ్య, సైదులు, లక్ష్మయ్య, శేఖరచారి, సైదమ్మ, వెంకటమ్మ, సాలమ్మ, అలివేలు, విజ, మల్లమ్మ, నారమ్మ, ఫాతిమా, లక్ష్మి, జయమ్మ పాల్గొన్నారు.



ధర్నాలో మాట్లాడుతున్న దేవేందర్‌రెడ్డి

ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలి



కట్టంగూర్ : మాట్లాడుతున్న పెంజర్ల సైదులు

కట్టంగూర్ : ఆశావర్కర్లకు కనీసం వేతనం రూ.18వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు పెంజర్ల సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లు తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మండలకేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సోమవారం నిరవధిక సమ్మె చేపట్టారు. ఈ కార్యక్రమంలో వెంకటమ్మ, ధనలక్ష్మి, రేణుక, పార్వతమ్మ, శ్రీదేవి, భారతి, సుజాత, సంధ్య, అనిత, శోభ పాల్గొన్నారు.

మర్రిగూడ : రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఆశ కార్యకర్తలు చేపట్టిన సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ల సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు మట్టం భాగ్యమ్మ, వసంత, పద్మ, అరుణ, పద్మ, సుజాత, ధనమ్మ, విజయమ్మ, మంజులమ్మ, సైదాబేగం, కలమ్మ, దుర్గమ్మ, అలివేలు, యాదమ్మ, మంజు, రోజా పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల నిరవధిక సమ్మె

రామగిరి(నల్లగొండ) : కనీస వేతనం అందజేయాలని డిమాండ్ చేస్తూ తిప్పర్తి మండల ఆశ వర్కర్లు పీహెచ్‌సీ ముందు సోమవారం నిరవధిక సమ్మె ప్రారంభించి మాట్లాడారు. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు మంగమ్మ, పార్వతమ్మ, పూలమ్మ, నిర్మల పాల్గొన్నారు.

దర్వేశిపురం ఆలయ హుండీ లెక్కింపు

కనగల్ : భక్తుల పాలిట కొంగుబంగరంగా విరాజిల్లుతున్న దర్వేశిపురం శ్రీ రేణుక ఎల్లమ్మ దేవస్థాన హుండీని ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం లెక్కించారు. 120రోజులకు రూ.24,67,298లక్షల ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ అల్గుబెల్లి నర్సింహ్మారెడ్డి, ఈఓ జల్లేపల్లి జయరామయ్యలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పూలమ్మ, అంజమ్మరామచంద్రు, ఎంపీటీసీ శైలజసైదులు, ఆలయ సిబ్బంది జినుకుంట్ల చంద్రయ్య, లింగయ్య, ఉపేందర్‌రెడ్డి, నాగరాజు, లింగస్వామి, యాదగిరి ఆలయ ముఖ్య అర్చకుడు నాగోజు మల్లాచారి పాలకమండలి సభ్యులు శ్రీశైలం, యాదగిరి, సైదులు, రాజాలు, శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.

పండిట్ దీన్ దయాళ్‌కు నివాళి



దీన్ దయాళ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న డ్వాబ్ ప్రతినిధులు

నల్లగొండ టూటౌన్ : మానవతావాద సిద్ధాంతకర్త, సామాజివేత్త పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా సోమవారం నల్లగొండలోని బీజేపీ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు గోలి మధుసూదర్‌రెడ్డి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, డాక్టర్ వర్షిత్‌రెడ్డి, యాదగిరాచారి, మండల వెంకన్న, చింతా ముత్యాల్‌రావు, అనిల్‌కుమార్, భవానీ ప్రసాద్, కాశమ్మ, నీరజ, తార పాల్గొన్నారు.

నల్లగొండ టూటౌన్ : పడింట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గొల్లగూడలోని డ్వాబ్ సంస్థ ఆవరణలో ఉన్న దీన్ దయాళ్ విగ్రహానికి డ్వాబ్ సంస్థ ప్రతినిధులు సోమవారం పూలమాల వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో డ్వాబ్ సంస్థ ప్రధాన కార్యదర్శి చొక్కారావు, పి దామోదర్‌రావు, పాపిరెడ్డి, వేణు, పాల్గొన్నారు.

చిట్యాల : మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో పండిట్ దీన్‌దయాళ్ జయంతి శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడిగ లక్ష్మయ్య, నర్సింగ్ వెంకటేశం, రాచకొండ నరేష్, గరిసె లింగస్వామి, గరిసె నరేష్, పరమేష్, నర్సింహ్మ, శ్రీనివాస్, మల్లేష్, అంజన్ పాల్గొన్నారు.

14 రకాల రేషన్ సరుకులు అందించాలి



జీపు జాతాకు స్వాగతం పలుకుతున్న మహిళలు

నకిరేకల్ : కేరళ, తమిళనాడు రాష్ట్రాల్లో తరహాలో సబ్సిడీ ధరలకే 14 రకాల రేషన్ సరుకులు అందించాలని ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన 'చలో ఢిల్లీ' జీపు జాతా సోమవారం నకిరేకల్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాలతో పేదలు కడుబీదలుగా మారుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి, ప్రతినిధులు సరోజ, నాగమణి, పద్మ, ఇందిర, మణెమ్మ, ఇందిర, పాల్గొన్నారు.

మంత్రి సత్యవతి రాథోడ్ దిష్టిబొమ్మ దహనం

నకిరేకల్ : అంగన్‌వాడీలపై మంత్రి సత్యవతి రాథోడు చేసిన వ్యాఖ్యలకు నిరసనగా నకిరేకల్ ఆసంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆమె దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ దళిత మోర్చా అధ్యక్షుడు గోలీ ప్రభాకర్, సీఐటీయూ జిల్లా నాయకులు వంటెపాక వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పోడిచెట్టి నాగమణి, సంఘ ప్రతినిధులు లతీఫా, సుజాత, సుభాషిని, అరుణ, శోభ, చంద్రమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, అండాలు, సైదమ్మ, జ్యోతి, కమల తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్ : మంత్రి దిష్టిబొమ్మతో ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు

నల్లగొండ టౌన్ : అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక గడియారం సెంటర్‌లో రాస్తారోకోను నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ సలీం మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యను ప్రభుత్వం పరిష్కరించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అద్దంకి నర్సింహ్మ, సలివోజు సైదాచారి, కె.విజయలక్ష్మి, రత్నమాల, ప్రకృతాంబ, ప్రమీల, సునీత, పార్వతి, సునంద, సరిత, యాదమ్మ, లక్ష్మమ్మ, నాగమణి, సముద్రమ్మ, జ్యోతి పాల్గొన్నారు.

శంకరయ్య కుటుంబానికి అండగా ఉంటాం

మర్రిగూడ : మండల కేంద్రానికి చెందిన పగడాల శంకరయ్య కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతిచెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బీజేపీ మండల అధ్యక్షుడు రాందాసు శ్రీనివాస్ ద్వారా మృతిచెందిన శంకరయ్య ఇద్దరు కుమార్తెలకు ఒక్కొక్కరికి రూ.1లక్ష చొప్పున రూ.2లక్షలను త్వరలోనే అందజేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శంకరయ్య మృతదేహం వద్ద పలువురు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వెంకటంపేట బాలయ్య, సిలివేరు వెంకటేష్, శ్రీరాములు, అంజయ్య, మధు, నగేష్, చంద్రయ్య, పెద్ద అంజయ్య, గ్యార గోపాల్, పరుశురాం, రామలింగం, రఘు, పల్లా వెంకటయ్య, రాజేందర్, సత్తిరెడ్డి పాల్గొన్నారు.

మూసీకి కొనసాగుతున్న ఇన్‌ఫ్లో

కేతేపల్లి : మండలంలోని మూసీ ప్రాజెక్టుకు ఇన్‌ఫ్లో కొనసాగుతుంది. దీంతో అధికారులు సోమవారం రెండు క్రస్టు గేట్లనుపైకి ఎత్తి దిగువకు నీటిని వదులుతున్నారు. ఎగువ నుండి మూసీకి 1,846 క్యూసెక్కుల వరదనీరు వస్తుంది. ప్రాజెక్టు గరిష్ట నీటి మట్టం 645 అడుగులు కాగా ప్రస్తుత నీటిమట్టం 644.30 అడుగుల వద్ద ఉంది. ఎగువ ప్రాంతాల నుండి వరద ప్రవాహం వస్తుండటంతో పాటు నీటి మట్టం గరిష్టస్థాయికి చేరువలో ఉండటంతో అప్రమత్తమైన అధికారులు సోమవారం ప్రాజెక్టు రెండు క్రస్టు గేట్లను ఒక అడుగు మేర ఎత్తి 1,098 క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. మూసీ రిర్వాయర్‌లో పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 4.46 టీఎంసీలు కాగా ప్రస్తుతం 4.28 టీఎంసీల నీరు నిల్వ ఉందని అధికారులు తెలిపారు.

అంకితభావంతోనే ప్రజల్లో గుర్తింపు

కేతేపల్లి : ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కడ పని చేసినా విధి నిర్వహణలో అంకితభావం ప్రదర్శిస్తే అక్కడి ప్రజల్లో ఆదరణ, గుర్తింపు తప్పకుండా లభిస్తాయని భీమారం సర్పంచ్ బడుగుల శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. మండలంలోని భీమారం జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం శైలజ వీడ్కోలు కార్యక్రమాన్ని సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు బదిలీపై వచ్చిన హెచ్ఎం కె.బిక్షమయ్య, పీఎస్ హెచ్ఎం నరేందర్‌రెడ్డి, సీఆర్పీ కె.మహేందర్, ఎస్ఎంసీ చైర్మన్ విష్ణు, రాములు, నాగరాజు, శ్రవణ్‌కుమార్, సయ్యద్ ఫరీద్, ప్రభాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.



శైలజను సన్మానిస్తున్న సర్పంచ్, ఉపాధ్యాయులు

డాక్టర్ పుల్లారావుకు సామాజిక రక్షకుడు అవార్డు

నల్లగొండ టౌన్ : ఐఎంఎ రాష్ట్ర నాయకుడు ప్రముఖ కంటి వైద్యనిపుణులు డాక్టర్ ఏసీహెచ్ పుల్లారావు- డాక్టర్ అనితారాణి దంపతులకు బంజారాహిల్స్ ఐఎంఏ ఆదివారం రాత్రి ఫిల్మ్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో సామాజిక రక్షకుడు అవార్డును ప్రదానం చేశారు. అవార్డును సినీ హీరో సుమన్, గాయకుడు మనో, బీఆర్‌నాయకులు వేణుగోపాలచారి, డి.నాగేందర్ , జాతీయ ఐఎంఏ ఉపాధ్యక్షుడు డాక్టర్ గట్టు సురేష్ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. వివిధ సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించినందుకు గాను ఈ అవార్డును ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మధుశేఖర్, డాక్టర్ మంజుల సంపత్‌రావు, ఐఎంఏ బంజారహిల్స్ అధ్యక్షుడు డాక్టర్ ప్రభుకుమార్, డాక్టర్ హరిచరణ్, డాక్టర్ వెంకట్, డాక్టర్ లింగమూర్తి పాల్గొన్నారు.



అవార్డును అందుకుంటున్న పుల్లారావు దంపతులు

మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నల్లగొండ : పట్టణంలోని 22వ వార్డులో మృతుడి కుటుంబానికి ఎంపీ కోమటిరెడ్డి రూ.20వేల సాయం అందించారు. వార్డుకు చెందిన మహమ్మద్ జాకీర్ హుస్సేన్ కుటుంబానికి భువనగిరి పార్లమెంట్ సభ్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారు రూ.20 వేల సాయం పంపించగా సోమవారం నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ మహమ్మద్ సమద్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. రూ.20 వేలను కుటుంబ సభ్యులకు అందజేశారు. అదే విధంగా పట్టణంలోని పాతబస్తీ 28వ వార్డ్ శివాలయ ప్రాంతానికి చెందిన కూరెళ్ల సరస్వతి అనారోగ్యంతో మృతి చెందింది. పార్టీ శ్రేణుల ద్వారా విషయం తెలుసుకున్న భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆ కుటుంబానికి రూ.10వేల సాయం పంపగా పట్టణ అధ్యక్షుడు గుమ్ముల మోహన్‌రెడ్డి, వార్డ్ ఇన్‌చార్జ్ గుండబోయిన వెంకటేశ్వర్లు, గుండెబోయిన మల్లయ్య యాదవ్, మామిడి కార్తీక్ తదితరులు సోమవారం సరస్వతి ఇంటికి వెళ్లి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం ఎంపీ పంపిన రూ.10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు.

సంక్షిప్త సమాచారం

కనుమూరి బాలప్రదీప్‌కు నివాళి

కట్టంగూర్ : విద్యావేత్త, జేపీసీ చైర్మన్ స్వర్గీయ కనుమూరి బాలప్రదీప్ 12వ వర్ధంతిని మండల కేంద్రంలోని సాందీపని ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కనుమూరి ప్రేమలత బాలప్రదీప్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాములు, ఉపాధ్యాయులు యాదగిరి, నాగమణి, పద్మ, రేణుక, స్వప్న, సరిత, లావణ్య, లక్ష్మి, శంకర్, మల్లేష్ ఉన్నారు.

టీఎస్ యూటీఎఫ్ బలోపేతానికి కృషిచేయాలి

చిట్యాల : టీఎస్‌యూటీఎఫ్ బలోపేతానికి కృషిచేయాలని ఆ సంఘం జిల్లా కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన ఆ సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనంతరం బదిలీపై వచ్చిన నూతన హెచ్ఎంకు శాలువా కప్పి సన్మానించారు.

విద్యార్థులకు అవగాహన

నల్లగొండ టూటౌన్ : తడి, పొడి, హానికరమైన చెత్తను వేరు చేయడం, చెత్తతో వర్మి కంపోస్టు తయారు చేసే విధానంపై మున్సిపల్ అధికారులు సోమవారం విద్యార్థులకు అవగాహన కల్పించారు. నీలగిరి మున్సిపాలిటీకి చెందిన శేషమ్మగూడెంలోని రిసోర్స్ పార్కులో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా న్యూస్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో సిస్టెంట్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, పర్యావరణ ఇంజనీర్ మనోహర్, పర్యావరణ ప్రేమికుడు సురేష్‌గుప్త, పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

నల్లగొండ : నల్లగొండ పట్టణంలోని చెన్న కేశవ స్కూల్‌లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రం 69ని ఓటరు జాబితా పరిశీలకురాలు కె.నిర్మల జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ తో కలిసి సందర్శించారు. వారివెంట అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, అర్.డి.ఓ రవి, తహశీల్దార్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

కల్లు గీత కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన నాయకులు

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్‌ను సోమవారం హైదరాబాద్‌లో మండల నాయీబ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రావుల నరసింహ తదితరులు పాల్గొన్నారు.